తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
శుక్రవారం 06 మార్చి 2026
పేజీలు : 12
Follow :

# 99 రోజులపాటు ప్రజాపాలన

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**నేడు మహబూబ్ నగర్‌లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశం**

**హాజరుకానున్న జిల్లా ఇంచార్జి మంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు**

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 05 (జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి అమలు చేసేందుకు "ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. నిర్దేశించిన తేదీల ప్రకారం రోజు వారీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికపై ఈ నెల 6న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశాన్ని మహబూబ్ నగర్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులోని ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోవివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో గ్రామస్థాయి



మొదలుకొని జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖల అధికారులందరూ తమకు నిర్దేశించిన తేదీల్లో క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో, బాధ్యతగా కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహిం చనున్నదని, ఇందులో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్, ఆరోగ్యం, విద్య సంక్షేమం, వ్యవసాయం, మహిళలు ,యువత, క్రీడలు, పర్యావరణం, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రత తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామసభలు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించి వారిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే ప్రత్యేక పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు చేసిన కార్యక్రమాలు చేపట్టనున్న కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు, ప్రత్యేకించి హెచ్ పి వి వ్యాక్సినేషన్, మిగతా8లో



## విద్యార్థుల భవిష్యత్తుకు..

# టెన్త్ కీలకం

**గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల నడిగడ్డ,మార్చి 5 (జనం సాక్షి) విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పదోతరగతి ఎంతో కీలకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆయా సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలించగా ఎక్కువగా గణితం,హిందీ,తెలుగు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చాయన్నారు. అలాగే ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ఆధారంగా చేసుకుని విద్యార్థులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. ఈనెల 14 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రధానంగా సి,డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నుంచి అడిగే ముఖ్యమైన అంశాలను తెలియజేసేందుకు నిపుణులచే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా కనీసం టాప్ -15లో ఉండేలా ఫలితాలు రావాలంటే ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలోని మిగతా8లో

## సింఘ్వీ, నరేందర్ రెడ్డిలకు శుభాకాంక్షలు



జడ్చర్ల, మార్చి 05 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ న్యాయవాది డా. అభిషేక్ మను సింఘ్వీ, సీనియర్ నేత వేం నరేందర్ రెడ్డిలను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**వేం నరేందర్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన తూడి మేఘారెడ్డి**

వనపర్తి బ్యూరో మార్చ్ 5 జనం సాక్షి రాజ్యసభ సభ్యుడిగా, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పేరును, ఏఐసీసీ ఖరారు చేసింది. ఈ క్రమంలో గురువారం అసెంబ్లీ సెక్రటరీకి, వేం నరేం దర్ రెడ్డి తన నామినేషన్ సమర్పించారు.

**వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన భీమ లక్ష్మణ్ ముదిరాజ్**



## పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష

నాగర్ కర్నూల్, మార్చి 5 (జనంసాక్షి): గురువారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు కేసులో నిందితుడిగా ఉన్న వనరాశి సుజిత్ కుమార్ అలియాస్ గణేష్ సంజయ్ నగర్ కాలనీ శ్రీపురం రోడ్ నాగర్ కర్నూల్ టౌన్ అండ్ మండల్ కి ఫోక్సో కేసు సెక్షన్ 3, 4 లో 20 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 20,000 వేల రూపాయలు జరిమానా, కేసు 96 దీటీయా లో 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10,000 రూపాయలు జరిమానా విధించిన నాగర్ కర్నూల్ జిల్లా స్పెషల్ స్పెషల్ జడ్జి శ్రీమతి నసీం సుల్తానా, ఈ కేసులో శిక్ష పడే విధంగా ప్రతిభ చూపిన అప్పటి టౌన్ సీఐ కనకయ్య గౌడ్, ఎస్సై గోవర్ధన్, ఎస్సై రమాదేవి, స్పెషల్ పి పి దామోదర్ రెడ్డి భరోసా లీగల్ ఆఫీసర్ వి గాయత్రి కోర్టు మానిటరింగ్ ఆఫీసర్ అభిషేక్ రెడ్డి ఎస్సై, కోటి లిజనింగ్ ఆఫీసర్ జి స్వామి, కోర్ట్ కానిస్టేబుల్స్ గుణశేఖర్ పిసి, నరేష్ మరియు ఇప్పుడు ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ఎస్సై గోవర్ధన్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రశంసించారు.

## సమ్మె బాటలో విద్యుత్ స్పాట్ బిల్లర్స్

**ఐదో రోజుకు చేరిన నిరసన**

**డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరిన యూనియన్**




నాగర్ కర్నూల్, మార్చి 5 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న స్పాట్ బిల్లర్లు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. వారి నిరసన కార్యక్రమం గురువారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. పని దినాలు పెంచాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ సమ్మె కొనసాగుతోంది. స్పాట్ బిల్లర్లు మార్చి 1వ తేదీ నుండి మీటర్ రీడింగ్ పనులను నిలిపివేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్ట్ విధానంలో చాలా సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ తమకు సరైన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో సుమారు150 మంది స్పాట్ బిల్లర్లు పనిచేస్తున్నట్లు సమాచారం. గత రెండు దశాబ్దాలుగా కేవలం నెలకు సుమారు రూ.2 వేల వేతనంతోనే పనిచేస్తున్నామని, జీవన వ్యయం పెరిగినా వేతనాల్లో మార్పు లేకపోవడం



## నూతన కలెక్టర్‌ను సన్మానించిన పాత్రికేయులు

అయిజ జనం సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా నూతనంగా వచ్చిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను కలిసి, శాలువతో సన్మానించి బొకే తో శుభాకాంక్షలు తెలియజేసినా నడిగడ్డ జర్నలిస్ట్ సభ్యులు. కార్యక్రమంలో అధ్యక్షులు ం.వీరన్న,తులసిరామ్, అమరేష్,రవి, వరప్రసాద్,జాన్, రాముడు, సతీష్ కుమార్,వీరేష్ పాల్గొన్నారు.

## రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

**- సద్వినియోగం చేసుకోండి : బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి**

ఊర్కొండ మార్చి 05, ( జనం సాక్షి ) ;

బిగ్ టీవీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి సహకారంతో మమత హాస్పిటల్ వారి సౌజన్యంతో నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామంలో మార్చి 7వ తేదీ శనివారం రోజు ఉదయం 8 గంటలకు గ్రామంలోని రామాలయం ఆవరణలో డాక్టర్ నయన్ రాజ్ తో పాటు 20 మంది డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరం




నిర్వహిస్తున్నామని ఈ అవకాశం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ధ్యాపవీరారెడ్డి తెలియజేశారు.సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ క్యాంపులో అందించు వైద్య సేవలు 1 జెనరల్ మెడిసిన్ ,2 మహిళావైద్యనిపుణులు, 3 ఎముకల వైద్యం ,4 గుండె వ్యాదినిపుణులు, 5 శ్వాసకోశ వైద్యులు ,6 నేత్రవైద్య నిపుణులు, 7 న్యూరాలజి వైద్యం, 8 ఈసీజీ ,9 బీపీ షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలియజేశారు.

## రాయికోడ్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

నర్వ మార్చి 5 (జనంసాక్షి):-

నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలో గురువారం ప్రాథమిక ఉన్నత పాఠాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు చాలా సంతోషం వ్యక్తం చేశారు, లక్ష్మీప్రసన్న,నవ్యశ్రీ,కలెక్టరుగా కావేరి, డిఈఓగా శివాని, ఎంపీడీఓ గా పవిత్ర,తహసీల్దార్ గా జ్యోతి,జిహెచ్ఎం లుగా మేఘన,హర్ష,పిఈటీ లుగా ఎన్ హర్షవర్ధన్,రామ్ చరణ్,సబార్డినేట్గా ప్రవీణ్ కుమార్ తో పాటు మరో పదిమంది ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు .అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం రాయల్ హెన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు.అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధా రాణి,నర్మద,వాలంటీర్ యన్ నర్సింలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

మాగనూర్ (జనం సాక్షి):- మాగనూరు మండలం వర్కుర్ గ్రామంలో మంత్రి వాకిటి. శ్రీహరి వారి ఆదేశంతో పాఠశాల ప్రహరీ గోడ 9.00000 లక్షల రూపాయలతో నిర్మాణానికి భూమి పూజ మండలంలోని వర్కుర్ గ్రామంలోని చాఎప్త్రఅంప్త్రవని ప్రాథమికోన్నత పాఠశాల కు (జూఖీ) కలెక్టర్ అవైలబుల్ ఫండ్స్ నిధుల నుంచి మంజూరైన తొమ్మిది లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం మాగనూరు మండలాధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , సర్పంచ్ లక్ష్మయ్య, భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని, స్కూల్ డెవలప్మెంట్ కోసము ఇంకా మునుముందు ఎన్నో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు..



కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షురాలు లక్ష్మి, స్కూల్ హెడ్మాస్టర్ శంకర్, పంచాయత్ సెక్రటరీ నరసింహారెడ్డి , ఉప సర్పంచ్ బన్నమ్మ రవి, గ్రామ వార్డు మెంబర్లు, మాజీ వాయిస్ ఎంపీపీ దూల తిప్పయ్య, వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా విద్యా కమిషన్ నివేదిక

పిఆర్టియు తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి

నాగర్ కర్నూల్, మార్చి 5 (జనంసాక్షి):



తెలంగాణ విద్యా కమిషన్ చేసిన కొన్ని సూచనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిఆర్టియు తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి తెలిపారు. గౌరవ అధ్యక్షుడు అమర్ సింహా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ సంయుక్తంగా గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, సమాజ నిర్మాణంలో వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం అనేది దేశ భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించాలని అన్నారు. మానవ వనరులను తయారు చేసే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం--2026 పేరుతో విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్ర విద్యా ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేయాల్సి ఉన్నప్పటికీ, అందులో ఉపాధ్యాయుల వేతనాలు, ప్రమోషన్లు, నియామకాలపై చేసిన వ్యాఖ్యలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు.

విద్యా గణాంకాల ఆధారంగా మదింపు చేయడం వల్ల విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు మరియు కనీసం నలుగురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రవాణా సౌకర్యం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్య, పాఠశాలలలో మౌలిక వసతులు, వృత్తి విద్య, క్రీడా విద్య వంటి అంశాలను బలోపేతం చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా విద్యా విధానం ఉండాలని కోరారు. అదేవిధంగా రాబోయే నియామకాలలో కాంట్రాక్ట్ విధానం తీసుకురావడం, అప్రెంటిషిప్ విధానం కొనసాగించడం, రెగ్యులర్ నియామకాలను తగ్గించడం వంటి అంశాలు నిరుద్యోగ యువతను మరియు ఉపాధ్యాయులను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. కాబట్టి విద్యా కమిషన్ నివేదికలోని, ఈ అంశాలను వెంటనే సవరిస్తూ, విద్యారంగ నిపుణుల సూచనలు తీసుకొని మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**ఎంపీ డీకే అరుణమ్మ నిధులతో సిసి రోడ్లు ప్రారంభం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

ఊర్కొండ మార్చి 05, (జనం సాక్షి) గ్రామాలు తండాల అభివృద్ధి బిజెపితోనే సాధ్య మవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో జడ్చర్ల నియోజకవర్గంతో పాటు ఊరుకొండ మండలానికి మరిన్నీ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండలం రాచాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కళ్యా తండా లో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ నిధులు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులను నాణ్యతతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు గిరి నాయక్,మాజీ అధ్యక్షులు ఆంజనేయులు , మండల ప్రధాన కార్యదర్శి పరుశరాములు, నాయకులు సుందర్ రెడ్డి , కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీను, బండి మల్లేష్ ,సందీప్ కుమార్ ,ఆంజనేయులు, రవి నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నేతల బహిష్కరణ

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ ఆర్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 5(జనం సాక్షి): మద్దూరు మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నాయకులు ఎం.డి. సలీం, జి. వీరరెడ్డి పై క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటూ పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించినట్లు నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేం దర్ రెడ్డి తెలిపారు.పార్టీ నియ మావళిని ఉల్లంఘించడం, పార్టీ నిర్ణయాలకు వ్యతిరే కంగావ్యవహరించడం, క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన కార ణంగా ఈ నిర్ణయం తీసుకు న్నట్లు వెల్లడించారు. మున్సి పల్ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారనే అభిప్రా యం వ్యక్తమైందని తెలిపారు.పార్టీ శ్రేయస్సు



దృష్ట్యా క్రమ శిక్షణ అత్యంత ముఖ్యమని, పార్టీ ఆదర్శాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖర్జూర, పండ్ల పంపిణీ

కల్వకుర్తిరూరల్,మార్చ్05,(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతోదాదాపు 3,600 కు పైగా ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ఖర్జూర పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ..శాంతి, ప్రేమ,ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి,ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని తెలిపారు.ప్రతి రోజు ఉపవాసాలు ఆచరిస్తూ మనసును పవిత్రంగా ఉంచుకోవడం, ప్రేమ,కరుణ,దానం వంటి గొప్ప విలువలను ఆచరణలో పెట్టడం రంజాన్ మాసం గొప్పతనమని,ఈ పవిత్ర సమయంలో తనవంతు చిరు కానుకగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తనవంతు తోడ్పాటును అందిస్తానని తెలుపుతూ,పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలోస్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు ఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రఘు, లింగం,గణేష్,యాదయ్య,విజయ్,శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.








## పరిశుభ్రమైన వార్డు-ఆరోగ్యకరమైన జీవితం

**- కల్వకుర్తి ఎనిమిదవ వార్డులో స్పెషల్ డ్రైవ్..**

కల్వకుర్తిరూరల్,మార్చ్ 5,(జనంసాక్షి): పరిశుభ్రమైన వార్డు-ఆరోగ్యకరమైన జీవితం అనే నినాదంతో కల్వకుర్తి మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో పార్శుద్ధ్య పనులు మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పర్యవేక్షించారు.కాలనీలోని మురికి కాలువలు శుభ్రం చేయిస్తూ,చెత్తాచెదారాన్ని తొలగిస్తూ,పరిసరాలని సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు.మన వార్డు శుభ్రంగా ఉంటేనే మన జీవితం ఆరోగ్యంగా ఉంటుందని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ పేర్కొన్నారు.

## ఎస్ఆర్ఓ ఏర్పాటుకు...

# అనువైన భవనం

- కావేరమ్మపేట మున్సిపల్ కార్యాలయ భవనం
- విశాలమైన కార్యాలయ గదులు
- సువిశాలమైన పార్కింగ్ స్థలం
- జాతీయ రహదారికి పక్కనే భవనం
- ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేని ప్రాంతం
- కావేరమ్మపేటలో రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజల వినతి

జడ్చర్ల, మార్చి 5 (జనంసాక్షి): జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ (గంజి) ప్రాంతంలో అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని కావేరమ్మపేటలో ఉన్న ప్రభుత్వ మున్సిపల్ కార్యాలయం భవనంలోకి మార్చాలని కావేరమ్మపేట ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటులో ప్రజల సౌకర్యార్థం తీసుకునే నిర్ణయాలే ఉత్తమ ఫలితాలను ఇస్తాయి.

మార్చి నెలలో మున్సిపల్ కార్యాలయం కావేరమ్మపేట నుండి బాదేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన భవనంలోకి మారనున్న నేపథ్యంలో ఖాళీ కాబోయే ఈ భవనాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయించాలని కావేరమ్మపేట ప్రజలు కోరుతున్నారు.ఖ ప్రస్తుతం కావేరమ్మపేటలో ఖాళీ కానున్న మున్సిపల్ కార్యాలయ భవనం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఏర్పాటుకు అత్యంత అనువైనదని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అద్దె భవనంలో ఇబ్బందులు పడేకంటే, సకల వసతులున్న ఈ ప్రభుత్వ భవనాన్ని వినియోగించుకోవాలని, అలాగే కావేరమ్మపేట ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.

**విశాలమైన కార్యాలయ గదులు:**
రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో డాక్యుమెంట్ల నిర్వహణకు, ప్రజలు వేచి ఉండటానికి తగినంత స్థలం ఈ భవనంలో ఉంది. ఇక్కడి గదులు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అవసరాలకు సరిగ్గా సరిపోతాయి.

**సువిశాలమైన పార్కింగ్:**
సాధారణంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ భవనం ముందు ఉన్న విశాలమైన స్థలం వల్ల వాహనాల పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**జాతీయ రహదారికి పక్కనే:**
44వ జాతీయ రహదారికి ఆనుకునే ఈ భవనం ఉండటం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి వెతుక్కునే పని లేకుండా సులభంగా చేరుకుంటారు.

**ట్రాఫిక్ ఫ్రీ జోన్:**
పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో కాకుండా, ఈ భవనం ఉన్న చోట ట్రాఫిక్ సమస్యలు తలెత్తవు. ప్రజలు ప్రశాంతంగా వచ్చి తమ పనులు పూర్తి చేసుకుంటారు.

**కావేరమ్మపేట ప్రజల విన్నపం:**
ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని, ఇక్కడికి తరలించడం వల్ల ప్రభుత్వానికి అద్దె భారం తగ్గడమే కాకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి. ప్రభుత్వ పెద్దలు, సంబంధిత అధికారులు స్పందించి కావేరమ్మపేటలోనే రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుతో కావేరమ్మపేట ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అలాగే కావేరమ్మపేట, జడ్చర్ల కలిపి మున్సిపల్ గా ఏర్పాటు చేసినప్పటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను బాదేపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడం, అటు కావేరమ్మపేట ప్రజలు అన్ని కార్యాలయాలకు బాదేపల్లి వెళ్లాల్సి వస్తుంది కనుక సబ్ రిజిస్టర్ కార్యాలయం, మున్సిపల్ వార్డు కార్యాలయం కావేరమ్మపేటలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.







## నిన్న వేలాడుతూన్న తీగలు నేడు స్తంభం పైకి



రాజాపూర్, మార్చి 5(జనంసాక్షి) : మండల పరిధిలోని రంగారెడ్డిగూడ వ్యవసాయ విద్యుత్ 11కెవి లైన్ తీగలు వదులుగా వేలాడుతూ ఉన్నాయని, రైతులు ఏఈ వెంకటేష్ తెలుపగా 24గంటల్లోనే స్తంభం వేయించి, విద్యుత్ తీగలు సరిచేయించారు. రాజాపూర్ మండలంలో విద్యుత్ సమస్య లపై విద్యుత్ అధికారులు తక్షణ మే స్పందించి సమస్యను పరిష్కరించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## మండలాలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూరి

నారాయణపేట మార్చి 5(జనం సాక్షి): నారాయణపేట నియోజక వర్గంలో కొత్తగా మూడు మండలాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడ్డాక మరిచి పోయారని నారాయణపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వేపూరి రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో సిఎం.రేవంత్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నియోజకవర్గంలో కొత్తగా కోటకొండ,కోయిల్ కొండ, కానుకుర్తి మూడు



మండలాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎన్ని కల్లో ప్రజలను మభ్యపెట్టి గెలుపొందారని అన్నారు. మూడు మండలాలు ఏర్పాటు అయితే ప్రజలకు పాలనా సౌలభ్యం అవుతుందని కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించారని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల పూర్తి అయినా నేటి వరకు ఏర్పాటు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసిం దని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు నారాయణపేట నియోజ కవర్గంలో కోటకొండ, కోయిల్ కొండ,కానుకుర్తి మండలాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో ఈ ప్రజలే కాంగ్రెస్ కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## చిన్నారులకు అన్నప్రాసన చేసిన కౌన్సిలర్ కల్పన

నారాయణపేట మార్చి 5 (జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రంలో బుధవారం 17వ వార్డు కౌన్సిలర్ కర్రె కల్పన రఘు రామయ్య చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అలాగే 21వ వార్డు కౌన్సిలర్ కమలాపూర్ ప్రభాకర్,22వ వార్డు కౌన్సిలర్ రాజేష్ ఘాట్ పాలు, గుడ్లు,బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ల మాట్లాడుతూ గర్భిణిలు,బాలింతలు ప్రభుత్వం తరపున అందిస్తున్న పౌష్టికాహారాన్ని కచ్చితంగా అంగన్ వాడి సెంటర్ కు వచ్చి తీసుకోవా లని కోరారు.గర్భిణులు ప్రతి నెలా ఆశావర్కర్లు చెప్పే సలహాలు, సూచనలు పాటించి క్రమం తప్పకుండా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు,ఆయాలు, ఆశాలు,కమిటీ సభ్యులు మంగలి నర్సిములు మహిళలు పాల్గొన్నారు.



# తాతపాపనిపల్లిలో గాంధీ విగ్రహంపై దాడి

దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి
ఆర్యవైశ్య సంఘం డిమాండ్

తూప్రాన్, మార్చి, 5(జనం సాక్షి): తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని తాతపాపన్ పల్లిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహంపై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం తూప్రాన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే దాడి జరిగిందా? అనే కోణంలో విచారిస్తున్నారు. ఈ సందర్భంగా నాచగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి చైర్మన్ దేవాలయ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ విగ్రహంపై దాడి జరగడం సమాజాన్ని కలవరపరిచే ఘటన అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగు తున్న నేపథ్యంలో తాతపాపన్‌పల్లి ఘటన కూడా ఒక పథకం ప్రకారం జరిగి ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ,దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.



మహాత్మా గాంధీ వంటి మహనీయుల విగ్రహాలపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆర్యవైశ్య సంఘం నాయకులు అనంతరం తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ జ్యోతి కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మహాత్మా గాంధీ విగ్రహంపై జరిగిన దాడికి పాల్పడిన నిందితులను వెంటనే



గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు బుక్క అశోక్, పల్లెర్ల బాలేష్ గుప్తా, పెద్దిగారి నగేష్ గుప్త, ఆర్యవైశ్య యూత్ అధ్యక్షులు దేవత శ్రావణ్ కుమార్, నాయకులు బుక్క విజయ్ కుమార్, నేతి సాగర్, ఉప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి అభివృద్ధికి కృషి చేస్తా

మున్సిపల్ కౌన్సిలర్
పోతుగంటి ప్రసాద్

చేర్యాల (జనంసాక్షి) మార్చి 04 : అంగన్ వాడి కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని 7వ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వార్డులో ఉన్న 9వ అంగన్ వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ను అంగన్ వాడి టీచర్ శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. త్వరలో పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేసి గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో పోలోజు ఆంజనేయులు, రంగోని శంకర్, మనెమ్మ, పరిపూర్ణ, రాజియా,భవాని, హారిక, భార్గవి,ఆయా



అనురాధ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి సల్మాన్ రాజుకు ఇవ్వాలి

నారాయణఖేడ్ నియోజకవర్గం పాస్టర్ల డిమాండ్

నారాయణఖేడ్ మార్చ్ 05 (జనం సాక్షి) గోనే సల్మాన్ రాజుకు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని నారాయణఖేడ్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పి బాబురావు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సల్మాన్ రాజ్ రాష్ట్రంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగి ఉండి వారి సమస్యలు తీర్చడంతోపాటు క్రైస్తవ సమాజం అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని వారు అన్నారు క్రైస్తవులకు చెందిన చర్చి స్థలాలతో పాటు సమాధుల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూసుకోవడంతో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను ధైర్యంగా ఎదుర్కొంటారని అలాగే క్రైస్తవులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి సత్తా కలిగిన వ్యక్తి కావడంతో రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి ఆయన దీటైన వ్యక్తి అని ఆ పదవి అతనికి ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు ఏం సామిల్ ,బోయాజు. ఎన్ సామెల్ రాజు ఎం ఏసుదాస్, బి సంజీవ్ కుమార్ శ్రీనివాస్ , మల్లేష్ ప్రకాశ్ గంగారాం అనిల్ తదీతరులు పాల్గొన్నారు.



# ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తాం

న్యాల్ కల్‌లో ఏటీఎం సేవలు ప్రారంభం
డీసీసీబి సీఈఓ ఎం.సురేష్

న్యాల్ కల్, మార్చ్ 05, (జనం సాక్షి) : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబి) ప్రత్యేకంగా దృష్టి సారించిందని, ఈ మేరకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్య నిర్వహణ అధికారి (సీఈఓ) ఎం.సురేష్ అన్నారు. గురువారం న్యాల్ కల్‌లోని డీసీసీబి బ్యాంకులో తాజాగా ఏటీఎం సేవలను అధికారుల సిబ్బంది, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఉదయం10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏటీఎం సేవలు కొనసాగనున్నట్లు సీఈఓ తెలిపారు.

త్వరలోనే 24 గంటల పాటు ఏటీఎం సేవలు కొనసాగేలా దృష్టి సారిస్తామని ఖాతాదారులకు స్పష్టం చేశారు. రైతులు, వ్యాపారులు, విద్యార్థునులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, తదితరులు స్థానిక బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఏజిఎం వెంకటేశం, స్థానిక బ్రాంచ్ మేనేజర్ ధనుంజయ, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, జగన్నాథ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రఫీయుద్దీన్, స్థానిక బ్రాంచ్ సిబ్బంది బసవరాజ్, సంతోష్, ప్రశాంత్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# వివాదాస్పద స్థలాన్ని.."ఆక్రమణలకు పాల్పడితే" కేసులు తప్పవు .. !

## - త్వరలో సర్వే చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం - న్యాల్ కల్ మండల తహసిల్దార్ ప్రభులు

న్యాల్ కల్, మార్చ్ 05, (జనం సాక్షి) : దశాబ్దాల కాలంగా వివాదాస్పదంగా ఉన్న స్థలాన్ని ఆక్రమణలు, కంచెలు, నిర్మాణాలు చేపడితే అట్టి వ్యక్తులపై రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల ఉత్తర్వుల మేరకు కేసులు తప్పవని తహసిల్దార్ ప్రభులు స్పష్టం చేశారు. గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రమైన న్యాల్ కల్ బైపాస్, ఆర్అండ్బి, కూరగాయల సంత, గ్రామ కంఠం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 204లో 0.23 ఎకరాలు, సర్వే నెంబర్ 203లో 1-6 ఎకరాల భూమి గత కొన్ని దశాబ్దాల కాలంగా వివాదాస్పదంగా ఉన్న కారణంగా త్వరలోనే సర్వే చేపట్టి సమస్యను పరిష్కరించునట్లు తహసిల్దార్ తెలిపారు. పలువురు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు వివాదాస్పద స్థలం ఆక్రమణలకు గురికాకుండా శాఖా పరమైన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. రూ: కోట్ల



విలువచేసే స్థలం సమస్య పరిష్కారం అయ్యేంతవరకు గ్రామానికి చెందిన ఇరువురు వివాదాస్పద స్థలంలోకి వెళ్లకూడదని ఆదేశించారు. ఏమాత్రం నిబంధన ఉల్లంఘించిన కేసులు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ, ఆర్అండ్బి, తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే వివరాలను సేకరించిన అనంతరం సర్వే చేపట్టనున్నట్లు తాసిల్దార్ తెలిపారు.





# మిర్జాపూర్ (బి)వద్ద ఆర్టీసీ బస్సులను అడ్డుకున్న ప్రయాణికులు

**బస్సులను ఆపాలంటూ నిరసన**

**జహీరాబాద్ - బీదర్ రోడ్డుపై నిలిచిన వాహనాల రాకపోకలు**

న్యాల్ కల్, మార్చ్ 05, (జనం సాక్షి) : ఉస్మానియా విశ్వవిద్యాలయం, 30 పడకల ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం), తపాలా, పశు వైద్య కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖలీల్ పూర్, రేజింతల్, ఎల్గోయి, తదితర గ్రామాలకు ప్రయాణం సాగించే ప్రధాన వేదిక.. గ్రామం మీర్జాపూర్ (బి). జిల్లాలోని వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు దశాబ్దాల కాలంగా మిర్జాపూర్ (బి) గ్రామం వద్ద నిలిచి రాకపోకలు సాగించేవి.



ప్రయాణికులు, రైతులు, వ్యాపారులు, విద్యార్థులు, తదితరుల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉండే మిర్జాపూర్ (బి) వద్ద ఆగకుండానే జహీరాబాద్ బీదర్ నారాయణఖేడ్ హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లడాన్ని నిరసిస్తూ.. వందలాది ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ అధికారుల తీరుకు నిరసిస్తూ.. గురువారం జహీరాబాద్ బీదర్ రోడ్డు, మిర్జాపూర్ (బి) వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. గ్రామానికి చెందిన ప్రయాణికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. రాస్తారోకో చేపట్టడంతో రోడ్డుపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సులు రోడ్డుపై నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకున్న జహీరాబాద్ డిపో మేనేజర్ స్వామి ఆదేశం మేరకు ఆర్టీసీ సీఐ శ్వేత, సిబ్బంది, జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, పోలీస్ సిబ్బందితో కలిసి ఆందోళన చేపట్టిన ప్రదేశానికి చేరుకొని ప్రయాణికులతో చర్చించారు. మీర్జాపూర్ (బీ) వద్ద ఆర్టీసీ బస్సులు ఆగేలా దృష్టి సారిస్తామని ఆర్టీసీ సీఐ హామీ ఇవ్వడంతో ప్రయాణికులు ఆందోళన విరమించారు.

**త్వరలో మిర్జాపూర్ (బి) వద్ద కంట్రోలర్ ను ఏర్పాటు చేస్తాం**
**- జహీరాబాద్ ఆర్టీసీ డీఎం స్వామి.**

న్యాల్ కల్ మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామం వద్ద జహీరాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు ఆగేలా దృష్టి సారిస్తాం. బస్సులు ఆగేలా త్వరలోనే ఓ కంట్రోలర్ ను ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్, సంగారెడ్డి, తదితర డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు మిర్జాపూర్ (బి) గ్రామం వద్ద నిలిచేందుకు ఆయా డిపోలకు చెందిన ఆర్టీసీ డిఎంలతో చర్చిస్తాం. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం.

# డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

**జనంసాక్షి ఎఫెక్ట్**

జడ్చర్ల, మార్చి 05 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరమణ థియేటర్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన ఉదంతంపై జనంసాక్షి ఫిబ్రవరి 28న ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించారు. డ్రైనేజీలో పేరుకుపోయిన ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లను వెంటనే తొలగించి శుభ్రం చేయించారు.

కేవలం వ్యర్థాలను తొలగించడంతోనే సమస్య శాశ్వతంగా తీరిపోదని, ప్రజల్లో మార్పు రాకపోతే మళ్ళీ అదే పరిస్థితి పునరావృతమవుతుందని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. డ్రైనేజీలు చెత్త కుండీలు కావని ప్రజలు గుర్తించి, ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు నియంత్రించాలి. ముఖ్యంగా ఇంట్లో వాడిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను నేరుగా డ్రైనేజీల్లో పడేయకుండా, తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకే అందించేలా పౌరులు బాధ్యత వహించాలి. మనం పడేసే



డ్రైనేజీల్లో ప్లాస్టిక్ ప్రవాహం

జడ్చర్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరమణ థియేటర్ రోడ్డులో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. ఎగువ నుండి వస్తున్న బాటిళ్లు, కవర్ల ప్రవాహం చూస్తుంటే పర్యావరణానికి మనం చేస్తున్న హాని స్పష్టమవుతోంది. మనం మన సౌకర్యం కోసం వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను (బాటిళ్లు, కవర్లు) సరైన పద్ధతిలో చెత్త బుట్టల్లో వేయకుండా, నేరుగా కాలువల్లో పడేయడం ద్వారా మనకు మనమే దీర్ఘకాలిక ఆరోగ్య మరియు పర్యావరణ సమస్యలను సృష్టించుకుంటున్నామని దీని అర్థం.

జనంసాక్షి 01 Mar 2026 - Page 8 https://epaper.janamsakshi.org/clip/458997

ప్లాస్టిక్ వల్ల డ్రైనేజీలు పూడిపోయి, వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపైకి చేరి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పర్యావరణ స్పృహతో ఆలోచించాలి.

మున్సిపల్ అధికారులు కేవలం శుభ్రం చేయడమే కాకుండా, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన కూడళ్లలో ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, డ్రైనేజీల్లో చెత్త వేసే వారికి జరిమానాలు విధించే నిబంధనలను కఠినతరం చేయాలి. వార్డుల వారీగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేయాలి. మన సౌకర్యం కోసం వాడే ప్లాస్టిక్, మన ఆరోగ్యానికే శాపంగా మారకూడదంటే మున్సిపల్ యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# ఎంఎన్ఆర్ హాస్పిటల్.. ఉచిత హెల్త్ క్యాంప్

చిలప్ చేడ్,05మార్చ్,జనంసాక్షి :- మండలంలోని బండపోతుగల్ గ్రామంలో సోమవారం నాడు ఎం ఎన్ ఆర్ హాస్పిటల్ బృందం వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించి రోగులకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి సంబంధించిన వారికి ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించి వెంటనే రోగికి సంబంధించిన మెడిసిన్ అందజేశారు. గ్రామంలో సుమారుగా 100 మంది రోగులకు ఎం ఎన్ ఆర్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ ద్వారా జనరల్ మెడిసిన్ జనరల్ సర్జన్ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ ఆప్తమాలజీ పీడియాట్రిక్ ఇఎన్టి డెంటల్ వైద్యులు ఇట్టి క్యాంపులో సంబంధిత వైద్య నిపుణులు 100 మంది రోగులకు సంబంధించి ఉచిత క్యాప్ ద్వారా సంబంధిత మెడిసిన్ అందజేసి మిగతా వారిని హాస్పటల్లో పది రోజులపాటు ఉచితంగా నిర్వహించే ఉచిత క్యాంపులో చికిత్స చేస్తామని డాక్టర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.లక్ష్మి ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, డాక్టర్ లు మధు చందన, వైష్ణవి, శార్జిల్,ఆకాంక్షిత, వర్జస పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలను నెరవేర్చుతున్న సర్పంచ్ పెంట గౌడ్

**ఆడబిడ్డ పెళ్లికి పూస్తే మెట్టలు బహుకరించిన శివగోని పెంటా గౌడ్**

తూప్రాన్ మార్చి, 5.( జనం సాక్షి):
మనోహరాబాద్ మండలం, లింగారెడ్డిపేట్ గ్రామ సర్పంచ్ గా శివగోని పెంటాగౌడ్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నందున స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. సర్పంచ్ శివగోని పెంటాగౌడ్ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా




పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నారు. గ్రామానికి చెందిన పెంజర్ల అశోక్ -- నాగమణి దంపతుల కుమార్తె నవనీత (రేఖ) వివాహ వేడుకలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు శ్రీ శివగోని పెంటా గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించారు. సర్పంచ్ శివగోని పెంటాగౌడ్ తో పాటు సురేందర్ రెడ్డి, వెంకట్ చారి, పలువురు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వెంకట్ చారి, సురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న లింగారెడ్డిపేట్ సర్పంచ్ శివగోని పెంటాగౌడ్ సేవలను అభినందించారు.

# ఆర్థిక సాయం అందజేత

నిజాంపేట, మార్చ్ 5 (జనం సాక్షి) :
మెదక్ జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ నాయకుల ద్వారా రజిత కీర్తిశేషులు లక్ష్మణ్ కుమార్తె నందిని వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి రోహిత్ రావు, హనుమంతరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల స్వామి, రావిపల్లి రవీందర్ రెడ్డి, రంగా రాధాకృష్ణ, ఎల్లం, లక్ష్మి నరసింహులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు





## శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకం

– కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్

కృష్ణ,మార్చి 5 (జనం సాక్షి):గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకమని ఎస్సై నవీద్ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మండలం కృష్ణ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణపై అవగా హన కల్పించారు. ఈ సమావేశంలో కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ మాట్లా డుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించా లని కోరారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న వివాదాలను ముందుగానే పరిష్కరించి లేదా పోలీసులకు సమాచారం అందించి శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు ,పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు.

## ఐదో రోజుకుచేరిన మీటర్ రీడర్స్ సమ్మె



మల్దకల్ మార్చి5 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు చేస్తున్న సమ్మె ఐదో రోజుకుచేరుకుంది. ఈ మేరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ టీజీఎస్పీడీసీఎల్లో తమకు కనీస వేతనం అందేలా చూడాలని,విద్యుత్ సంస్థలో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పీస్ రేటు విధానం రద్దు చేయాలని,కనీస వేతనం అమలు చేయాలని,130 రోజుల పని దినాలు కల్పించాలని,జీవో నెంబర్ 11 అమలు చేయాలిఖాళీగా ఉన్న సబ్ స్టేషన్ లో ఐటిఐ అర్హత కలిగిన వారిని మీటర్ రీడర్లుగా తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్ యొక్క కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలని మండల అధ్యక్షుడు మేకల సోంపల్లి వెంకటేష్ అన్నారు. ఈ సమ్మెలో ప్రధాన కార్యదర్శి అశోక్ కార్యదర్శులు జయరాజు,వెంకటేష్, మూడింటి శివరాజు,వీరేష్ నరేష్,పరశురాముడు, ఆంజనేయులు,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### తోటి విద్యార్థులకు విద్యాబోధన

మక్తల్, మార్చి 05 (జనంసాక్షి)
మక్తల్ మండలంలోని ఎంపీ యుపిఎస్ కాచువార్ పాఠాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్‌గా తేజ, డిఈఓగా హిమబిందు, ఎంఈఓగా ఆదిత్య తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు ప్రమోషన్ పై వెళ్లిన నిర్మల ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రి ప్రైమరీ టీచర్ అశ్విని, సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ టీచర్స్, డాక్టర్ నవీన,ఆశా వర్కర్ పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణిచివేస్తాం

జిల్లా ఎస్పీ
సునిత రెడ్డి



వనపర్తి బ్యూరో మార్చ్ 5 జనం సాక్షి
వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేదని,ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి, ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అణిచివేస్తామని, జిల్లా ఎస్పీ సునిత రెడ్డి హెచ్చరించారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల, పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై, పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. తూముకుంట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో, జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, సుగంధ రత్నం, వీపనగండ్ల ఎస్సై, రాణి, పోలీసులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 9 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,తెలిపారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జిల్లాలో 30 కేసులు నమోదు కాగా, ఒక వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక 15 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రకృతి సంపదలను అక్రమంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యతకు తీవ్ర భంగం కలుగుతుందని, భవిష్యత్ తరాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశముందని అందువల్ల ప్రజలు చట్టాలను గౌరవిస్తూ ఇసుక అక్రమ తవ్వకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకం లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, చట్ట అమలులో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రజల సహకారంతోనే అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టగలమని ఆమె పేర్కొన్నారు.

## కాన్సీరామ్ జయంతి సభను విజయవంతం చేయాలి



### రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న

ఎర్రవల్లి, మార్చి 5 (జనం సాక్షి):ఈనెల 15వ తేదీన బడంగ్ పేటలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహుజన రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, జోగులాంబ గద్వాల జోనల్ ఇంచార్జి అంతటి నాగన్న సూచించారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకొని సభ ఉంటుందన్నారు.

గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు పార్లమెంటు, అసెంబ్లీలో ఉండాలని కాన్షీరాం గారు 1984లో బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో రాజకీయ ప్రకంపనలను సృష్టించిన కాన్షీరామ్ గారి జయంతి సందర్భంగా బడంగ్ పేటలో ఈనెల 15న భారీ బహిరంగ సభ ఉందన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా నుండి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, బహుజన మేధావులు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్, గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు ఆకేపోగు వెంకట్, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పరిమళ శాంతి రాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, సీనియర్ నాయకులు బుచ్చన్న బుచ్చన్న, సుధాకర్, గద్వాల మండల అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

## సంగీతంతో విద్యార్థుల సృజనాత్మకత పెరుగుదల

### సంగీత పాఠాలు బోధిస్తున్న నవీందర్

వెల్దుర్తి మార్చ్ 5 జనం సాక్షి
సంగీతం వల్ల విద్యార్థులలో సృజనాత్మక పెరుగు తుందని వెల్దుర్తి హై స్కూల్ హెచ్ఎం సాంబయ్య అన్నారు. గురువారం పాఠశాలలో సంగీత క్లాసులను ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంగీతం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని సృజనాత్మకత పెరుగుతుందని ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అలాగే సంగీత వాయిద్యాలు వాయించడం వల్ల మనసు, శరీరం మధ్య సమన్వయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సంగీత వైద్యాలలో శిక్షణ అనేది విద్యార్థులకు ఒక అమూల్యమైన అవకాశం అని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులను రోజువారిగా నిర్వహించడం జరుగుతుందని సంగీత విద్వాంసుడు నవీందర్ రోజు మూడు గంటలు క్లాస్ చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసుధ చార్లెస్ శ్రీనివాస్ ఖదీర్ పద్మజ సునీత వెంకట్ రెడ్డి తదితర టీచర్లు పాల్గొన్నారు.






## పార్టీ పటిష్ట కోసం బీజేపీ మోర్చా కమిటీలు కీలక భూమి పోషించాలి

**వనపర్తి :** వనపర్తి బిజెపి జిల్లా మోర్చాల అధ్యక్షులను ప్రకటించిన బిజెపి అధ్యక్షుడి.నారాయణ భారతీయ జనత పార్టీ పటిష్ట కోసం, బీజేపీ మోర్చా కమిటీ లు కీలక భూమి పోషించాలని, వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ పిలుపు నిచ్చారు. గురువారం వనపర్తి ,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ,జిల్లా కోర్ కమిటీ సభ్యుల .సమక్షంలో, జిల్లా మోర్చాల అధ్యక్షులను ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలపడడానికి, పార్టీకి వెన్నుముక లాంటి, జిల్లా మోర్చా కమిటీలు అత్యంత కీలకమని, కావున నూతనంగా నియామకమైన యువమోర్చా, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా, ఎస్టీ మోర్చా, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలింగ్ బూత్ స్థాయి, నుంచి మండల జిల్లా స్థాయి, వరకు పార్టీలో చురుకుగా పనిచేసే కార్యకర్తలను, నాయకులను, గుర్తించి బాధ్యతలు అప్పగించి, రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, సింగిల్ విండో, ఎన్నికలలో సత్తా చాటాలని తద్వారా 2029 శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి.శ్రీశైలం, కేతూరి బుడ్డన్న , జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, కోశాధికారి బండారు కుమారస్వామి, కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, చెన్నయ్య, పట్టణ నాయకులు సూగూరు రాములు, రాయన్న సాగర్, దశరథం ,చాణక్య, నవీన్ సాగర్ పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ధ్వంసం

## దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

తూప్రాన్ మార్చి 5( జనం సాక్షి): తూప్రాన్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ధ్వంసంచేసిన నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్ పట్టణంలో తెలంగాణ గౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం కలకలం రేపింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని గుర్తుచేసుకుంటూ తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాత్రి సమయంలో కొందరు దుండగులు ధ్వంసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మెట్లు ఎక్కి వెనుక భాగంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వీపు భాగాన్ని పగులగొట్టినట్లు స్థానికులు గుర్తించారు. ఉదయం స్థానికులు అక్కడికి చేరుకుని విగ్రహం ధ్వంసమై ఉండడాన్ని గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం సీసీ కెమెరాల నిఘాలో ఉన్నప్పటికీ దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సీసీ కెమెరాల పుటేజ్‌ను పరిశీలించి నిందితులను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ధ్వంసం చేయడం తెలంగాణ భావజాలాన్ని అవమానపరిచే చర్య అని స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దుండగులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. సీసీ కెమెరాల పుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. విగ్రహాన్ని పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





## శంశల్లాపూర్‌లో స్వయం పాలన దినోత్సవం

న్యాల్ కల్, మార్చ్ 05, (జనం సాక్షి) : స్వయం స్వపరిపాలన కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలను చేపట్టి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. గురువారం మండలంలోని శంషాల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయురాలు కవిత నందినిల ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిగా కృష్ణ, మండల విద్యాధికారిగా నిషాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా భవాని, వరూధిని, ఆషారాణి, వర్షిని, రజియా, అంజలి, సరిత, తిప్పన్న, దర్శన్, తదితరులు చక్కని పాఠాలు బోధించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఘనంగా జరుపుకున్నారు.

## ఎస్ఐ అపూర్వరెడ్డిని సన్మానించిన బీజేపీ నాయకులు



చేర్యాల (జనంసాక్షి) మార్చి 05 : ఇటీవల చేర్యాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జి. అపూర్వరెడ్డిని గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో బీజేపీ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకి శాలువాతో కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్ర మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి,గుర్జకుంట గ్రామ సర్పంచ్ కాశెట్టి పాండు,సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు,ముచ్చంతుల సిద్ధారెడ్డి, మన్నె సత్య వర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి తొట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,ఏకాగ్రత,పట్టుదలే విద్యార్థికి ఆయుధాలు



అయిజ జనం సాక్షి : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హై స్కూల్లో తక్కువ భయం ఎక్కువ ఏకాగ్రత మెరుగైన ఫలితాలు" అనే అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాములు, ఎంఈఓ ఆహ్వానం మేరకు అయిజ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ బృందం కలిసి మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.తమ పాఠశాలలో చదివిన ఒక విద్యార్థి ఈరోజు అయిజ పట్టణానికి ప్రథమ పౌరుడిగా ఎదగడం తమకు ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సురేష్ మాట్లాడుతూ, తాను ఇదే బాయ్స్ హై స్కూల్‌లో ఒక సాధారణ విద్యార్థిగా చదివానని, అదే పాఠశాలకు ఈరోజు ముఖ్య అతిథిగా రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని, ఇది తన పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. అనంతరం, పాఠశాల చదువులో, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ చేతుల మీదుగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరాలని ప్రోత్సహించారు. తన పూర్వ పాఠశాలకు రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం ప్రభుత్వ స్థాయిలో గానీ, వ్యక్తిగతంగా గానీ పూర్తిస్థాయిలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ అడిగా, పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అలాగే జెడ్పిహెచ్ఎస్ బాయ్స్, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పసుపులేటిలో గోదావరి నీటి పరవళ్ళు

## - హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



వెల్దుర్తి మార్చి 5 జనం సాక్షి హల్దీ వాగులో గోదావరి జలాలు పర్వాలు తొక్కుతున్నాయి మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని హకీంపేట గ్రామ శివారులో హల్దీ ప్రాజెక్టు మత్తడి దుంకుతుంది ప్రాజెక్టు నుంచి వస్తున్న గోదావరి జలాలు వెల్దుర్తి మండలం లోని హస్తాల్పూర్ కొప్పులపల్లి వెల్దుర్తి చెక్కు డ్యామ్ నుండి నీరు కిందికి వస్తున్నాయి శుక్రవారం ఉప్పు లింగాపూర్ చెక్ డాం నుండి చెట్లపల్లి చెక్ డ్యామ్ కు నీరు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు దీంతో నది పరివాహక ఆయకట్టు రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు యాసంగి పంటలకు నీటికి కొదవలేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు కేసీఆర్ కలలుగన్న బంగారు తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నెరవేరిందని రైతులందరూ సంబరాలు చేసుకుంటున్నారు.



# నిరంతరం ప్రజా సేవలో పరితపిస్తున్న మద్వార్ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి



మక్తల్, మార్చి 05 (జనంసాక్షి) తనను నమ్మి గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి చూరగొంటున్నాడు. మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఏప్పటికప్పుడే సమస్యలు పరిష్కారానికి సర్పంచ్ ముందుకెళ్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. సైడ్ డ్రైనేజీలో ఉన్న మురుగు మట్టిని తీసి వేయించడం రోడ్డుకు ఇరువైపులా ముండ్ల చెట్లను తొలగించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడం, వేసవి రాకముందే మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టడం ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించడంలాంటి పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం నారాయణపేట మెయిన్ రోడ్డు మద్వార్ (స్టేజ్) నుంచి గ్రామంలోకి వెళ్లే బీటీ రోడ్డు ఇరువైపులా మొలిచిన ముండ్ల చెట్ల వలన ప్రజలు నరకయాతన పడుతుండటంతో చూసి చెట్లను జెసిబి తో ముండ్ల చెట్లను తొలగించారు. దీంతో గ్రామ వాసులు రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించడం వల్ల రవాణా సౌకర్యం గాని విద్యార్థుల కోసం వచ్చే బస్సులు గాని ఇబ్బంది లేకుండా వుంది అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ కె శివాని శ్రీనివాస్, వార్డు మెంబర్ నరసింహ, ఎర్ర తాజప్ప, పూజ బాలప్ప, వడ్ల రాములు, గుడిసె రాజు, దుబాయ్ హనుమంతు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి : జిల్లా కలెక్టర్

గద్వాల నడిగడ్డ,మార్చి 5 (జనం సాక్షి);
జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న పుణ్యక్షేత్రాలు, చరిత్రత్మక ప్రదేశాలు, ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. టూరిజం పాలసీలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 27 స్పెషల్ టూరిజం ఏరియాలను ఇదివరకే ప్రకటించగా అందులో ఒకటైన జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు ఐ డెక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ కర్ణాటక లిమిటెడ్ ఆర్కిటెక్చర్స్ ప్రతిపాదనలపై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల వద్ద ప్రసాద్ స్కీం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశారని, భక్తులకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు, ఆలయాల వద్ద పచ్చదనం పెంచేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద యాత్రికుల వసతి సౌకర్యార్థం అవసరమైన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలన్నారు. బీచుపల్లి ఆలయం వద్ద కృష్ణా నది మధ్యలో ఉన్న నిజాం కొండ ఐలాండ్ ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. గద్వాల కోట బురుజుల అభివృద్ధితోపాటు కోట సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు వద్ద ఇప్పటికే రూ.15 కోట్లతో థీమ్ పార్క్ ను నిర్మిస్తున్నందున, అవసరమైన ఇతర పర్యాటక నిర్మాణాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టుతో పాటు బీచుపల్లి కృష్ణా నదిలో బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలని సూచించారు. గద్వాల చేనేత చీరల ప్రత్యేకత వివరిస్తూ ఎక్స్పీరియన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను వివరిస్తూ జాతీయ రహదారి 44 మీదుగా పలుచోట్ల ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి పరిచి విస్తృత ప్రచారం కల్పిస్తే పర్యాటక శాఖకు మంచి ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. ఐ డెక్ సంస్థ పర్యాటక శాఖను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కృష్ణయ్య, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, టూరిజం



డిప్యూటీ ఈఈ పర్సవేది, ఏఈ నరేష్, బీచుపల్లి ఆలయ ఈవో రామన్ గౌడ్, ఐ డెక్ సంస్థ ప్రతినిధులు గాబ్రియల్, సాత్విక, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు టెన్త్ కీలకం

మండలాల వారీగా, కేజీబీవీలు, గురుకులాలు, జడ్పిహెచ్ఎస్, తదితర కేటగిరీల వారీగా పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇవ్వనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకు తాను స్వయంగా రాసిన కలెక్టర్ సర్ లేఖను అందించడం జరిగిందన్నారు. అనంతరం గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, రచయిత అనిమోని మహేందర్ రాసిన అమర శ్రీ వ్యాకరణం పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, డిపిఓ శ్రీకాంత్, సెక్టోరియల్ అధికారి మైఖేల్, ఆయా సబ్జెక్టుల నిపుణులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

వనపర్తి బ్యూరో మార్చ్ 5 జన సాక్షి
ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న, మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.గురువారం వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన జయమ్మ చంద్రశేఖర్ గౌడ్,బాలమ్మ రామస్వామి,నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశానికి, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు.అనంతరం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన, మేకల వెంకటయ్య తిరుపతమ్మ,ఈడిమాకుల కృష్ణయ్య నారమ్మ , కురుమూర్తి లక్ష్మీ, ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, న్యాయవాది తిరుపతయ్య, పిసిసి సభ్యులు శంకర ప్రసాద్, గ్రామ నాయకులు పాపిరెడ్డి, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ సత్య రెడ్డి, చిన్న మందులు సర్పంచ్ స్వరూప వెంకటస్వామి, దొడగుంటపల్లి సర్పంచ్ పెంటయ్య, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సుదర్శన్, చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ ఉద్యోగులకు ఉచిత వైద్యంపై క్యాబినెట్ ఆమోదం హర్షణీయం

సంగారెడ్డి, మార్చు 05( జనం సాక్షి )
రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు అలాగే ఉద్యోగంలో కొనసాగుతున్న ఉద్యోగులకు హెల్త్ కార్డు ద్వారా ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించడానికి క్యాబినెట్ లో ఆమోదం తెలపడం హర్షణీయమని రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ ఎస్సై ఎల్లయ్య పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి లోని రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ కార్యాలయంలో నెల వారి సమీక్షా సమావేశం అధ్యక్షులు ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు అలాగే ఉద్యోగంలో కొనసాగుతున్న అధికారులకు హెల్త్ కార్డు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించడానికి క్యాబినెట్ లో ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు. క్యాబినెట్ ఆమోదంతో పాటు వెంటనే జీవో విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



పోలీసు అధికారుల పట్ల ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు విట్టల్ , జెనరల్ సెక్రెటరీ మహేష్ , ట్రెజరి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఎ. ప్రభాకర్ రావు , మెంబర్స్ జహంగీర్, మల్లికార్జున్, విజయప్రకాష్, షఫీ, యాదగౌడ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## 99 రోజులపాటు ప్రజాపాలన

సోలార్ విద్యుత్ ,జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కార్యక్రమాలు, పిల్లలకు గుణాత్మక విద్య అందించడం, డ్రగ్స్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, జాబ్ మేళా నిర్వహణ, పర్యావరణంలో భాగంగా నర్సరీల పంపకం, వివిధ పథకాల కింద ఇప్పటివరకు లబ్ధిదారులకు చేకూర్చిన లబ్ది వంటి వాటిని గ్రామ సభలలో వివరించడం, యువజన వారోత్సవంలో భాగంగా నిర్వహించే మండల స్థాయి కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు భాగస్వాములుతీ కావాలని, అలాగే అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమాల వంటివి నిర్వహించాలని చెప్పారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో శానిటేషన్ కార్యక్రమాలతో పాటు, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని,పెండింగ్ ఫైల్స్ సెక్షన్ వారీగా ఆయా శాఖల్లో లిస్ట్ రూపొందించి క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఆయా శాఖల వారిగా సాధించిన అభివృద్ధిపై ప్రజలందరికీ తెలియజేయాలని, అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు తమకు సంబంధించిన షెడ్యూల్డ్ ప్రకారం ఆయా రోజుల్లో చేపట్టే కార్యాచరణ తో సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా స్థాయిలో



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా,మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా కార్యక్రమాలు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని షెడ్యూల్డ్ వారీగా రోజూ వారీ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా అంశాల వారిగా నిర్వహించాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్.డి.ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ లు,జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## కల్వకుర్తిలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కల్వకుర్తిరూరల్,మార్చ్ 5,(జనంసాక్షి):-
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం మొదటి సంవత్సరం గణితం,చరిత్ర,జంతుశాస్త్రం, పరీక్షలు నిర్వహించారు.ఏడు పరీక్షా కేంద్రాలలో 1482 మంది విద్యార్థుల గాను,1422 మంది పరీక్షలకు హాజరైనట్లు నిర్వాహకులు రామ్ రెడ్డి తెలిపారు.60 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

## అందులకు అందుబాటులో లైబ్రరీ

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయ్ కుమార్**

నారాయణపేట మార్చి 5(జనం సాక్షి): జిల్లా గ్రంథాలయంలో ఇక నుంచి అందులకు గ్రంథాలయం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ అన్నారు.గురువారం సవ్యవస్థను జిల్లా గ్రంథాలయంలో ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు కంప్యూటర్ నుంచి వినికిడి యంత్రంతో సమాచారం తెలుసుకుంటారని తెలిపారు.ప్రస్తుతానికి గ్రంథాలయంలో ఒక కంప్యూటర్ ఏర్పాటు చేశామని నూతన భవనంలో మరిన్ని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అంధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి యం.ప్రతాప్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంజయ్య**

రాయికోడ్,మార్చి 5 (జనం సాక్షి)
మండలంలోని కర్చల్ గ్రామ పరిధిలోగల శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి తృతీయ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో అమ్మవారి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కర్చల్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలో బోనాల ఊరేగింపు కనులపండుగగా సాగింది. గ్రామ పురవీధులన్నీ భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ జి. అంజయ్య దంపతులు పాల్గొని అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు సతీష్ కుమార్,మండల యూత్ మాజీ అధ్యక్షులు.సింగీతం ప్రభాకర్,తాలూకా కుర్మా సంఘం అధ్యక్షులు సింగీతం రాజు కూర్మ, గ్రామ పెద్దలు ఈ వార్షికోత్సవ వేడుకల్లో, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు, కర్చల్ గ్రామ గౌడ సంఘం పెద్దలు కల్పగురి కిష్టాగౌడ్, శంకరయ్య గౌడ్, రాంకిష్టాగౌడ్, యధాగౌడ్, శ్యామయ్యగౌడ్, శంకరయ్య గౌడ్, రామగౌడ్, ప్రభాకర్ గౌడ్,



దుర్గాగౌడ్, అనంతరాంగౌడ్, శ్రీనివాస్ గౌడ్, విష్ణుగౌడ్, బాబాగౌడ్, రాజుగౌడ్, శేఖర్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, మోహన్ గౌడ్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ గంప చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ గాజుల బాబు కుమార్,సింగీతం సొసైటీ మాజీ చైర్మన్ నజీర్,రాయికోడ్ మండలం.రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు దాడువై పవన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల ఫణి రాజ్, సొసైటీ డైరెక్టర్ పట్లోళ్ళ జైపాల్ రెడ్డి, పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కొత్తపల్లి ఫిబ్రవరి 6 (జనం సాక్షి)
గురువారం నాడు ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడిజింత లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తమ బాధ్యతలను విషయాల వారిగా నిర్వర్తించారు. ఉదయం ప్రార్థన, బోధన విషయాలను చక్కగా పని చేశారు. అనంతరం సాయంత్రం వారి యొక్క విధి నిర్వహణలో అటు పోట్లను, విద్యా బోధన లో ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావించారు. ప్రధానోపాధ్యాయులు గా శివనీల, డిఈఓ శివలక్ష్మి, ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక



అయిజ జనం సాక్షి : అయిజ మండల కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలు పై చర్చించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ 06.03.2026 నుండి 12.06.2026 వరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో, ఎమ్మార్వో,ఎంఈఓ, ఎంఏఓ, ఎస్సై, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా ఉంటుంది

**- తహసిల్దార్ వరలక్ష్మి**

వీపనగండ్ల, మార్చ్ 6 (జనం సాక్షి )
వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని ఎంపికలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నియమ నిబంధనలకు లోబడి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు రాముడు, జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, రాముడు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మె బాటలో విద్యుత్ స్పాట్ బిల్లర్స్

తీవ్ర అన్యాయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్పాట్ బిల్లర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేసి పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ- 101 యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బందెల కృష్ణయ్య, ఉధ్యక్షులు కొలువుల కృష్ణ, మరియు ప్రధాన కార్యదర్శి జగటి కురుమూర్తి, కుడుముల నరేష్, హరిప్రసాద్, హర్షద్ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్సై కే రాణి**





వీపనగండ్ల, మార్చ్ 6 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని వాగు నుండి అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను స్థానిక ఎస్సై కే. రాణి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తూముకుంట గ్రామం వాగులోని కొత్త బ్రిడ్జి వాగు నుండి అనుమతి లేకుండా తరలిస్తున్న లోడుతో ఉన్న ఒక ట్రాక్టర్ ను ఎనిమిది ఖాళీ ట్రాక్టర్లను సీజ్ చేసినట్టు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తర లిస్తే ట్రాక్టర్ యజమానుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిబంధనల మేరకు ప్రభుత్వ అనుమతితో ఇసుక తరలించుకోవచ్చని అన్నారు. ఇసుక అనుమతి కోసం ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని ఆఫ్లైన్ పద్ధతిలో ఇసుక తీసుకపోవడానికి అనుమతి లేదని ట్రాక్టర్ యజమానులను ఉద్దేశించి తెలిపారు.ట్రాక్టర్లను సీజ్ చేసి ట్రాక్టర్ యజమానుల పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నిరక్షరాస్యత,దారిద్ర్య రేఖకు ఎన్నో కుటుంబాలు

**- సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**



గద్వాల టౌన్ మార్చి 5 జనంసాక్షి
జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ భాషను ఘనంగా సన్మానించిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్. ఈ సందర్భం గా డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో అతి పేదరికం,నిరక్షరాస్యతలో ఉందని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎన్నో కుటుంబాలు విద్య,అభివృద్ధికి దూరంగా ఉన్నారని అన్నారు.రైతులు మధ్య తరగతి వారు వ్యయ ప్రయాసలకోర్చి జీవనం గడుపుతున్నారని వారి జీవితాల్లో అభివృద్ధికి బాటలు వేయాలని.జిల్లాను విద్య, వైద్యం, వ్యవ సాయం అభివృద్ధి చెందేలా మీవంతు సహకారాన్ని నడిగడ్డ ప్రాంత ప్రజలకు అందించాలని నూతన కలెక్టర్ ను కోరారు.

# తాటి బెల్లం టీ పాయింట్ ప్రారంభోత్సవంలో సీఎం సురేష్

అయిజ జనం సాక్షి:
అయిజ పట్టణంలోని చిన్న తాండ్రపాడు చౌరస్తాలో గల జయరాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన తాటి బెల్లం కాఫీ, జ్యూస్ లవర్స్,షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్థిరపడాలని మంచి స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యశీ విషయంలో తాటి బెల్లం ఎంతో ఉపయోగం అని అన్నారు. అలాగే ఈ వ్యాపారాన్ని ప్రారంభించిన జయరాజుకు అభినందనలు తెలియజేసి విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.





## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

జడ్చర్ల, మార్చి 05 (జనంసాక్షి): హైదరాబాద్ శంషాబాద్‌లోని జి.ఎం.ఆర్ ఏరినాలో గురువారం జరిగిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి, వారు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




మల్దకల్ మార్చి5 (జనంసాక్షి) మండల పరిధిలోని బిజ్వారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారంస్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశము ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా అరుణ,ఆర్డీవో గా మోహన్ ,డీఈఒగా శ్రావణి, ఎంఈఓగా అభిషేక్, ప్రదానోపాధ్యాయులుగా శివ పదవ తరగతి విద్యారులు పాఠశాల ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిహెచ్ఎం మహేష్ మాట్లాడుతూ జీవితములో ప్రతి ఒక్కరు పాఠశాల గడిపిన కాలం ఎంతోఅమూల్యమైనదని విద్యార్థులందరు పదవ తరగతి వార్షిక పరీక్షలో మంచి ఉత్తీర్ణత శాతము సాధించవలసినదిగా విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు శైలజ శ్రీనివాసరెడ్డి,పాఠశాల జిహెచ్ఎం గౌనిమహేష్,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అనురాధ,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**మాగనూరు (జనం సాక్షి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాగనూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నేటి నుంచి అనగా తేదీ 06.03.2026 నుండి 15.03.2026 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేయుటకై మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మరియు పంచాయతీ కార్యదర్శు లు అందరూ నేటి నుంచి కార్యక్రమంలో పాల్గొనాలని మాగనూరు ఎంపీడీవో శ్రీనివాసులు ఒక ప్రకటన తెలిపారు.

## రహదారికి అడ్డంగా బోర్ మోటర్

### సర్పంచ్ శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో సమస్య పరిష్కారం

వెల్దండ మార్చి 05 ( జనంసాక్షి ) :
వెల్దండ మండలం పరిధిలోని చెర్కూరు గ్రామంలోని నాల్గవ వార్డులో బోరు మోటర్ నడి రోడ్డుపై ఉండడంతో వాహనదారులు, ప్రయాణికులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ బచ్చులకూర శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని డ్రిల్లింగ్ మిషన్ సహాయంతో రోడ్డును తవ్వించి బోరు చుట్టు అండర్ గ్రౌండ్ రింగులు ఏర్పాటుచేసి వాహనదారుల ప్రయాణాన్ని సులభతరం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించిన సర్పంచును గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లాలయ్య, కాలనీవాసులు రామకృష్ణ, మల్లయ్య, సందీప్, లింగేష్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

అమరచింత జనం సాక్షి మార్చి 10 వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో జరిగే విప్లవ వీరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోష్ (రవన్న) 10వ వర్ధంతి సభ జరుగుతుంది.ఈ సభకు సంబందించిన గోడపత్రికను అమరచింత మార్క్స్ భవన్ లో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి రాజు, పార్టీ మండల కార్యదర్శి రాజన్న లు మాటాడుతూ తెలంగాణ మట్టి మగణాల్లోంచి, ఖమ్మం జిల్లా పోరాట కౌగిళ్ళాలోంచి విప్లవ శక్తిగా శ్రమించి అంకితమయ్యాడు. చంద్రబోస్ (రవన్న)యొక్క 10 వ వర్ధంతి కి హాజరై జయప్రదం చేయాలనీ, ఆయన ఆశయాలను.కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ



ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ మాస్లామని, మండల.నాయకులు.కురుమన్న, .భక్తరాజు, రాంచందర్.జీ, ఆనంద్, బి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం



నారాయణపేట మార్చి 5(జనం సాక్షి): నారాయణపేట మండలం తిర్మలాపూర్ గ్రామంలో గురువారం నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం చేశారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రెడ్డి డిసిసి మాజీ అధ్యక్షుల కుంభంశివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణ పేట మండలం తిరుమలపురం గ్రామం లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదోడి సొంతింటి కల నెరవేరు తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏ రాజు వార్డ్ మెంబర్ బొర్ర వెంకటయ్య,ఇ వెంకటయ్య యువ నాయకులు బొర్రవెంకటయ్య మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బొర్ర రాములు బొర్ర వాడేప్ప దస్తప్ప ఊరడి శీను కోటకొండ మండల నాయకులు ఎడ్ల రాజు ప్రభంజనరావు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు సుంకిరెడ్డి ఘనంగా ఇఫ్తార్ విందు

వెల్దండ మార్చి 05 ( జనంసాక్షి ): పవిత్ర రంజాన్ మాసం శాంతి ప్రేమ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆయన సోదరులకు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వెల్దండ, తలకొండపల్లి, కల్వకుర్తి, ఆమనగల్, కడ్తాల్ మండలాల్లో ఇఫ్తార్ విందులో భాగంగా గురువారం దాదాపు 3600 కు పైగా ముస్లిం మైనార్టీ కుటుంబాలకు ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని, ప్రతి సంవత్సరం పవిత్ర సమయంలో తన వంతు చిరు కానుకగా ఖర్జూర పండ్లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం లతో పాటు ఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ రాములు ,రఘు ,లింగం గణేష్, యాదయ్య విజయ్, శ్రీపతి శేఖర్, నాగిళ్ల శివ, సుధాకర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీపీఐ నాయకులు

చేర్యాల (జనంసాక్షి) మార్చి 05 : చేర్యాల పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు ఆవుశర్ల కృష్ణ కుమార్తె యమునా-విశాల్ కుమార్ వివాహ వేడుకలు చేర్యాల మండల కేంద్రంలోని శ్రీ శివ ప్రసన్న గార్డెన్ లో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు అందే అశోక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మాజీ పట్టణ కార్యదర్శి బండ్ల వెంకటయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, జర్నలిస్టు అరిగే రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సెర్వికల్ క్యాన్సర్ నివారణ టీకా పంపిణీ

జడ్చర్ల, మార్చి 5 (జనంసాక్షి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీ ఆదివారం జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సెర్వికల్ క్యాన్సర్) నివారణకు ఉద్దేశించిన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మనుప్రియ తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా భవిష్యత్తులో వచ్చే క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం కేవలం 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు మాత్రమే పరిమితం చేయబడిందని, అంటే 26/02/2011 నుండి 25/02/2012 మధ్య జన్మించిన బాలికలు మాత్రమే ఈ ఉచిత టీకా పొందడానికి అర్హులు. ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ నెల రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుంది. అయితే ఆదివారాలు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలలో వ్యాక్సినేషన్ కేంద్రం పనిచేయదని తెలిపారు.



# పేటలో ఘనంగా జిల్లా స్థాయి యువ విద్య పోస్టర్ మేళా పోటీలు

నారాయణపేట మార్చి 5(జనం సాక్షి):ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ గురువారం నారాయణపేట లో జిల్లా స్థాయి యువ పోస్టర్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగానారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందరాజు మాట్లాడుతూ ఎస్‌సీఈఆర్టీ తెలంగాణ రాష్ట్ర జనాభా విద్య విభాగం ఆధ్వర్యంలో మరియు న్యాకో వారి సౌజన్యంతో యువస్థాయి విద్య ఎయిడ్స్ అవగాహన ,జీవన నైపుణ్యాలు అంశంపై జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలు నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విజయవంతంగా నిర్వహించ బడ్డాయనీ తెలిపారుఈ పోటీలలో జిల్లాలోని 84 పాఠశాలల నుండి (ప్రైవేట్ -- 10, కేజీబీవీ -- 10, ప్రభుత్వ/జిల్లా పరిషత్ -- 64) విద్యార్థులు పాల్గొని ఎచ్ ఐ వి,ఎయిడ్స్ అవగాహన, నివారణ చర్యలు, యువత ఆరోగ్య పరిరక్షణ, జీవన నైపుణ్యాలపై సృజనాత్మక పోస్టర్లను రూపొందించారు.పోటీల అనంతరం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ లక్ష్మీకాంత్, శ్రీధర్, పాల్గొని ఎచ్ ఐ వి సంక్రమణ విధానం, తీసుకో వాల్సిన జాగ్రత్తలు, అపో హలను తొలగించారు. విద్యార్థులుగా సమాజంలో అవగాహన పెంపొందించా ల్సిన బాధ్యత వంటి అంశా లపై కూలంకషంగా వివరించా రు.పోటీలలో విద్యార్థుల విభాగంలో ప్రథమ బహుమతి అర్జున్ (8 వ తరగతి, బహర్‌పేట్, కోస్గి) గెలుచుకోగా, రెండవ బహుమతి అఖిల (8వ తరగతి, కేజీబీవీ మద్దూర్) గెలుచుకున్నారు.అదే విధంగా ఉపాధ్యాయుల విభాగంలో ప్రథమ బహుమతి శ్రీను (జెడ్పీ స్కూల్ సర్జఖాన్‌పేట) గెలుచుకోగా, రెండవ బహుమతి రామచంద్ర రెడ్డి (జెడ్పీ గర్ల్స్, ఊట్కూరు) గెలుపొందారు.కార్యక్రమ నిర్వాహకులు విద్యాసాగర్ మాట్లాడుతూ




జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన చెలిమి క్లబ్స్ ద్వారా విద్యార్థుల్లో కౌమార విద్య, జీవన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో నిర్వహిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్, జిసిడిఓ సంగీత, అలాగే జిల్లా రిసోర్స్ పర్సన్స్ వెంకటేష్ గణప, సంతోష్, అక్కల్ లక్ష్మణ్ వివిధ పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

# వాతావరణంలో ప్రజాపాలన పండుగ

**జిల్లా కలెక్టర్**
**ఆదర్శ్ సురభి**





వనపర్తి బ్యూరో మార్చ్ 5 జనం సాక్షి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని మార్చి 6న వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో పండగ వాతావరణం లో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలుపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయడం జరిగిందని, గ్రామ, పట్టణాల్లో ప్రజలకు లబ్ది చేకూర్చిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేవిధంగా చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.మార్చి 6వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పండగ వాతావరణం లో ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అధికారులందరూ తమ పరిధిలోని మండలాలు, మున్సిపాలిటీలలో ర్యాలీ తీసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. అనంతరం తమ కార్యాలయాల్లో, గ్రామాల్లో, ఇతర పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టిన అనంతరం పనికి ముందు తర్వాత ఎలా ఉందనే ఫోటోలను డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. మార్చి 6 నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను అందరినీ భాగస్వాములు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు అందరూ తమ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న ఫైల్స్ అన్నిటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ - అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళలు, పర్యావరణం వంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 థీమ్ లు ఉంటాయని, ప్రతి థీమ్ కొరకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో అధికారులు గ్రామసభల ద్వారా ఈ రెండున్నర యేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందించిన, లబ్ధి చేకూర్చిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని.. అందుకోసం అన్ని రకాల డేటాను సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలని, పనిచేయక ముందు, పని చేశాక జరిగిన కార్యక్రమ ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంటేషన్ చేయాల్సిందిగా ఆదేశించారు. రోజువారీ కార్యక్రమాలు నివేదిక రూపంలో అందజేయాల్సి ఉంటుందని సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఎవరైనా అలసత్వానికి తావు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలి

జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో తహసిల్దార్లు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. కేవలం మన ఇసుక వాహనం ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి ఇసుక దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ స్థలాల కు సంబంధించిన డేటా సమర్పించాలని ఆదేశించారు. కేటగిరీల వారీగా స్థలాల డేటాను రాబోయే పది రోజుల్లో సమర్పించాలని ఆదేశించారు. ఏదుల శ్రీరంగాపూర్ రేవల్లి మండలాలకు సంబంధించి నిర్మాణంలో ఉన్న నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాలను పూర్తి చేసి ఈ నెల పదో తేదీలోగా అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నట్లయితే వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు సహకరించాలని ఆదేశించారు. అంతేకానీ లబ్ధిదారులు ఎవరు అధిక మొత్తంలో వడ్డీలకు రుణాలు తీసుకునే పరిణామాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో కేవలం 5 నుంచి ఆరు లక్షల రూపాయలతో అద్భుతమైన మోడల్ ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించడం జరిగిందని లబ్ధిదారులకు వాటిని సందర్శించి ఆ విధంగా నిర్మించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్న లబ్ధిదారులను మార్చి 19వ తేదీ ఉగాది నాటికి గృహప్రవేశం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్, జడ్పీ సి ఈ ఓ యాదయ్య, హౌసింగ్ డి ఈ విటోభా, డి ఎల్పి వో రఘునాథ్, తహసీల్దార్ లు,ఎంపీడీఓ లు, మున్సిపాలిటీ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా రాత్రి వేళలో ఇష్టానుసారంగా ఇసుక తరలిస్తున్న ఇసుక మాఫియా

మాగనూర్ (జనం సాక్షి):
మాగనూరు మండల బుధవారం తేదీ 4. 3. 2026 రోజు మండల గిర్ధావరి మరియు మైనింగ్ =× ప్రతాప్ రెడ్డి మాగనూర్ హెడ్ కానిస్టేబుల్ అర్జున్ కలిసి అక్రమ ఇసుక తారలిస్తున్నారు అని ఫిర్యాదు రాగా, అడవి సత్యారం గ్రామ శివారులో గల పెద్దవాగులో అనుమానాస్పదంగా ఒక హిటాచి వాహనం ఉన్నది అట్టి వాహనాన్ని వడ్వాట్ గ్రామ ౹ూా ఆధీనంలో ఉంచి మరియు అదే విషయాన్ని పోలీసు వారికి పర్యవేక్షణ చూడమని చెప్పడం జరిగింది. అయితే రాత్రి వేళలో ఇట్టాచి జీజదీ వాహనంను యజమాని ఎవరి అనుమతి లేకుండా తీసుకెళ్లడం జరిగింది కావున ఇట్టి ఇట్టాచి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని మగానూర్ పోలీసులన్నీ ఆయా గ్రామస్తులు కోరడమైనది.

## స్మశాన వాటికలో ముళ్ళ పొదలను తొలగింపు



అయిజ జనంసాక్షి : అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం 9వ వార్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ ఎదురుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి 18 వార్డు కౌన్సిలర్ కే నర్సమ్మ పిజికే రాఘవేంద్ర ఆధ్వర్యంలో బీసీల స్మశాన వాటికలో జెసిపి తో ముళ్లపదలను తొలగిస్తూ స్మశాన వాటికను శుభ్రంగా చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీను, రవిటైలర్, మధు,నాగేష్, వీరేష్, రాజశేఖర్, బంగారప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు

కృష్ణ, మార్చి 5 (జనం సాక్షి ):కృష్ణ మండలం లోని అన్ని గ్రామాల్లో ఈనెల 6 నుంచి 15 వరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించా లని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కృష్ణ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులను, కోరారు.

# నేడు కొల్చారం మండలంలో ఎమ్మెల్యే చే పలు పనులకు శంకుస్థాపనలు

కొల్చారం, మార్చ్ 5 ( జనం సాక్షి ):
కొల్చారం మండలంలో ఈనెల ఆరవ తేదీన శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పలు పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరిశంకర్ గుప్తా తెలిపారు. కొల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామంలో మహిళా సమైక్య భవనం, రైతు సేవా సంఘం, ఎనగండ్ల గ్రామంలో మహిళా సమైక్య భవనముకు భూమి పూజ కార్యక్రమం కలదు.



కావున ఇట్టి కార్యక్రమానికి సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సింగల్ విండో చైర్మన్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షుడు బోర్లపు శ్రీనివాస్ గుప్తా**



జనం సాక్షి మార్చి 5 నర్సాపూర్ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆర్య వైశ్యుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా అన్నారు గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మెదక్ తో పాటు తూప్రాన్ సమీపంలోని తాత పాపానపల్లిలో మహాత్మా గాంధీ విగ్రహాలను పథకం ప్రకారం ధ్వంసం చేసి అవమాన పరిచారని ఆయన అన్నారు. ఈ సంఘటనలు ఒకదాని వెనుక ఒకటి జరుగుతుండడంతో పతకం ప్రకారమే దాడులు జరుగుతున్నట్టు భావించాల్సి వస్తుందని. దేశానికి అహింస సత్యాగ్రహాలతో స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ. మహాత్మా గాంధీ విగ్రహాలకు ఈ విధంగా అవమాన పరుస్తుండడం దారుణమైందని అందువల్ల ప్రభుత్వం తక్షణం స్పందించి మెదక్ తో పాటు తాత పాపాన్ని పల్లిలలో గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఇలాంటి ఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు లేని పక్షంలో ఆర్యవైశ్య సంఘాలతో పాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు

## యువకుడు ఆత్మహత్య

గద్వాల టౌన్ మార్చి 5 జనంసాక్షి

బుధవారం రాత్రి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సరోజ్ 21సం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఒడిస్సాకు చెందిన సరోజ్ గద్వాలలోని శ్రీకృష్ణ గ్రాండ్ హోటల్ లో సర్వర్ గా పని చేస్తున్నాడు.భీంనగర్ లో ఓ ఇంటిలో నివసిస్తున్న సరోజ్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.అతని స్నేహితులు కిటికిలోంచి చూడగా విగత జీవిగా కన్పించాడు.స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.గద్వాల టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నిరుపేద కుటుంబ వివాహానికి పుస్తే మట్టెలు

– ఎన్ఆర్ ఐ కవిత వీరేంద్ర ఫణికుమార్

చేర్యాల మర్చి 05, (జనంసాక్షి) : చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తరిగొప్పుల సిద్ధులు ఆనసుర్య రెండవ కుమార్తె వివాహానికి ఎన్ఆర్ ఐ నూనె (ఉత్కం) కవిత–వీరేంద్ర ఫణి కుమార్ పూస్తే మట్టెలు వారి తండ్రి ఉత్కం బాలరాజు చేత పెళ్లి కుటుంబానికి అందేలా చేశారు. కవిత తమ్ముడు ఉత్కం భానుచందర్ గౌడ్ వారి తండ్రి ఉత్కం వెంకటేశ్వర్లు గౌడ్ కలసి రూ.2000 రూపాయలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లాపురం వరేష్, ముస్కు శ్రీకాంత్, రమేష్ చారి,మొగుళ్ళ భాస్కర్,సాతెల్లి సుధాకర్,చింతల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధునికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

– జిల్లా విద్యాధికారి విజయ

శంకరంపేట మార్చ్ 5 (జనం సాక్షి)

పెద్దశంకరంపేట, ప్రస్తుత పరిస్థితుల్లో ఏ రంగంలో అయినా ఆధునిక ఎంతో అవసరమని దానిని చిన్నప్పటి నుంచే విద్యార్థులకు నేర్పించడం హర్షించదగిన పరిణామని జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. గురువారం సాయిచైతన్య పాఠశాలలో రోబో జన్ ఇన్నోవేషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోబో ఎగ్జిబిషన్ మొదటిసారిగా ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొనరు ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం! అల్లాదుర్గం సీఐ రేణుక, సీఎంఓ రాజు, ఎంఈఓ శేఖర్, విశ్రాంత ఎంఈఓ వెంకటేశం,



కరస్పాండెంట్ గంగాధరౌడ్, ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్, భూమేశ్వర్ గౌడ్, శ్రీకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్నగర్ :** గద్వాల జోగులాంబ జిల్లా అదనపు కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న వి. లక్ష్మీ నారాయణ ,కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆశీర్వదించారు.హైదరాబాద్ పట్టణంలోని బి.యన్.రెడ్డి సాగర్ రోడ్డులో గల ఎస్ పి ఆర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వివాహానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. హిందూ సాంప్రదాయంలో వివాహ వేడుకకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇలాంటి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించిన లక్ష్మీనారాయణ ని ఎమ్మెల్యే అభినందించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, డాక్టర్ పగిడాల శ్రీనివాస్, బ్రహ్మం చారి, సురేందర్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,వివాహానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, సతీమణి శారద రెడ్డి, కుమారుడు నవనీత్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు వారు పుష్ప గుచ్చాలను అందించి అభినందనలు తెలియజేశారు.



## గుండెపోటుతో పోతిరెడ్డిపల్లె కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి సతీమణి మృతి

**- ఫోన్‌లో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి**

చేర్యాల(జనంసాక్షి)మార్చి 05 : పోతిరెడ్డి పల్లె గ్రామ మాజీ ఎంపిటిసి, ప్రస్తుత గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట వెంకటస్వామి సతీమణి కోట సరోజన గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఫోన్ లో పరామర్శించి వారి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, పెంభర్ల రామ్ తిరుపతి,బోయిని రాజు,జింకల మోహన్, సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పుల్లని నర్సింగరావు ఉన్నారు.

## పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే విజయం ఖాయం

– టీఆర్‌జిపిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్

కోహెడ మార్చి 05:( జనంసాక్షి ):– పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, ఉంటే విజయం ఖాయమని టీ ఆర్ జి పి ఏ సిద్దిపేట జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో గురువారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహనకల్పించారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు.ఈ పరీక్షలు కేవలం మార్కుల కోసం మాత్రమే కాదు, భవిష్యత్తు చదువులు అలాగే జీవిత లక్ష్యాలకు పునాది కూడా అవుతాయన్నారు. కోహెడ గురుకులం విద్యార్థులు మంచి ప్రతిభ కలవారు. మీరు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారు. మీ విజయమే మీ తల్లిదండ్రులకు, గురువులకు అలాగే



ఈ పాఠశాలకు గౌరవాన్ని తీసుకొస్తుందని అన్నారు.“పట్టుదలతో చదివితే విజయం తప్పకుండా మీవే అవుతుంది.” గురుకులంలో చదివే మీకు మంచి వాతావరణం, మంచి గురువులు ఉన్నారు. కష్టపడి చదివితే మీరు తప్పకుండా మంచి మార్కులు సాధిస్తారు. ఈ పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని రేపటి దేశ భవిష్యత్తుకు సహకారాలు అందించాలన్నారు. విద్యార్థుల ను కలిసి ఆయన తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గడ్డం వెంకట్రామిరెడ్డి,అధ్యాపకులు సంతోష్ తిరుపతి రెడ్డి,సుజాత, పాఠశాల ఉపాధ్యాయుల బృందం అలాగే తల్లిదండ్రుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి

**- మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చ్ 5 (జనం సాక్షి): ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తేదీ. 06.03.2026 నుండి 12.06.2026 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టే 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి చర్చించుటకు గురువారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్ సమక్షంలో కౌన్సిలర్ల తో, మున్సిపల్ సిబ్బంది తో సమావేశము ఏర్పాటు చేశారు . మున్సిపల్ కమిషనర్ని, సిబ్బందిని చైర్పర్సన్ ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు, మున్సిపల్ కమిషనర్ , వైస్ చైర్ పర్సన్ , అన్ని వార్డుల కౌన్సిలర్లు , మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ డిఈ , మేనేజర్ , సీనియర్ అసిస్టెంట్లు, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నూకలకు విశిష్ట గౌరవం

## ఐఓఏసీఓఎన్ 2025 బెస్ట్ పేపర్ అవార్డు



**కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్‌లోని ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థలో ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా. శ్రీనివాస్ రెడ్డి నూకలకు విశిష్ట గౌరవం దక్కింది. భారత ఆర్థోపెడిక్ రంగంలో ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ నిర్వహించిన ఐఓఏసీఓఎన్ 2025 సదస్సులో కన్సల్టెంట్ విభాగంలో బెస్ట్ పేపర్ అవార్డును అందుకొని విశిష్ట గౌరవాన్ని సాధించారు. డా. శ్రీనివాస్ రెడ్డి 1985-1991 మధ్య కాకతీయ మెడికల్ కాలేజీ, వరంగల్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1993--1996 మధ్య అదే కళాశాలలో ఎం.ఎస్. (ఆర్థోపెడిక్స్) పూర్తి చేశారు. అనంతరం 1996-1997లో డా. మిలింద్ చౌదరీ వద్ద ఇలిజారోవ్ విధానంలో ఫెలోషిప్ పూర్తి చేశారు. 2000లో ఇటలీలోని లీకో జనరల్ హాస్పిటల్‌లో డా. మారిజియో కతాగ్ని పర్యవేక్షణలో ఇలిజారోవ్ మెథడాలజీలో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ పొందారు. ఇప్పటివరకు 2000కిపైగా ఇలిజారోవ్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. అనేక ఇలిజారోవ్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో అనేక పత్రాలు ప్రవేశపెట్టారు. ప్రముఖ జర్నల్స్‌లో పలు పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఏఎస్ఏఎంఐ ఇండియాలో ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఫ్యాకల్టీగా సేవలందించారు. 2003లో ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో ఉత్తమ పేపర్ ప్రదర్శనకు వ్యాఘ్రేశ్వరుడు గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఐఓఏసీఓఎన్ 2025 బెస్ట్ పేపర్ అవార్డు ద్వారా డా. శ్రీనివాస్ రెడ్డి తమ పరిశోధన, వైద్య నైపుణ్యం మరియు అకాడమిక్ సేవలకు మరొక గొప్ప గుర్తింపు పొందారు. ఈ విజయం ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ, కరీంనగర్ వైద్య వర్గాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ ఇజ్రాయిల్, సిఏవో రామచందర్ రావు, రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ఎన్ ప్రసాద్,హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ కళ్యాణ్ చక్రవర్తి, హెచ్ ఓడి ఆఫ్ ఆర్థోపెడిక్ డాక్టర్ మోతిలాల్, హెచ్ ఓడి ఆఫ్ అనస్థీషియా డాక్టర్ నిఖిల్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ వరుణ్ కృష్ణ, డాక్టర్ అభిలాష్, డాక్టర్ నరేష్, డాక్టర్ అనిల్ కుమార్ , డాక్టర్ తిరుపతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ రావు, వైద్య విద్యార్థులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య

**శివ్వంపేట మార్చి 5 జనంసాక్షి :** శివ్వంపేట మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన మన్నె శ్రీశైలం ( 42 )సంవత్సరాలు తనకున్న భూమి లో వ్యవసాయం చేసుకుంటూ జీవణం గడుపుతారు. గత కొన్ని రోజుల నుంచి శ్రీశైలం అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల దావాఖాన లో చూపిచ్చుకున్నప్పటికీ ఆరోగ్యం బాగు కానందున గురువారం ఉదయం 6 గంటలకు సమయంలో గంగాయపల్లి గ్రామ శివారులో గల తన వ్యవసాయ భూమిలో ఉన్న ఒక వృక్షానికి ఉరి పెట్టుకొని చనిపోయి ఉన్నాడని మృతుడి భార్య మన్నె రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

### పోలీసుల వేధింపులే ఆత్మహత్య కారణమని కుటుంబ సభ్యులు ఆరోపణ



**మల్దకల్ మార్చి 5 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ గ్రామానికి చెందిన కుమ్మరి శేషన్న (38) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఉదయము తమ వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా చుట్టుపక్కల ప్రజలు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.వెంటనే కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య చేసుకున్న కుమ్మరి శేషన్న మృతదేహం వద్ద బోరుమని విలపించారు.దీనికి సంబంధించిన సమాచారం ప్రకారం మృతుడు భార్య గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన పద్మమ్మను వివాహం చేసుకున్నాడు.గత కొంతకాలంగా భూ తగాదా విషయంలో గొడవలు జరిగాయి.ఇటీవల ఆలూరు గ్రామంలోని వ్యవసాయ పొలం దగ్గర కూడా గొడవలు, భూతగాదాలో మృతుడు శేషన్న తల దూర్చడంతో గట్టు పోలీసులు శేషన్నను గత నెల27న అదుపులోకి తీసుకొనివిచారణ చేశారు. శేషన్నను తీవ్రంగా కొట్టి దెబ్బలకు తట్టుకోలేక భయాందోళనకు గురి చేయడంతో ఈ ఘాతకానికి పాలు పడ్డాడనికుటుంబ సభ్యులు ఆరోపించారు.గురువారం పోలీసులు మరోసారి స్టేషన్ రావాలని ఫోన్ చేయడంతో మనస్థాపన గురై చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని,పోలీసులు వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు.మృతుడు భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండ శ్రీహరి తెలిపారు. నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# బీడీ కూలి రూపాయలు 400 పెంచాలి

### మార్చి 12న చిన్న చింతకుంటలో కార్మిక గర్జన

**అమరచింత (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో తారతమ్యాలతో 230 నుండి 290 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు బీడీ కార్మికులకు కనీసం వేతనాలు జీవో 41 ప్రకారం 1000 బీడీలకు సుమారు 400 రూపాయలు పైనే ఇవ్వవలసి ఉంటుంది రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీ కనీస వేతనం 250 రూపాయలు ఇవ్వాలని నిర్దేశించింది వ్యవసాయ కూలీలకు 500 నుంచి 800 రూపాయల వరకు రోజువారి కూలి లభించడంతో బీడీ కార్మికులు అనేక గ్రామాల్లో బీడీ 10 బదిలీ వ్యవసాయ కూలీలుగా సీజన్లో ఇతర పనులకుపోతూ అధిక కూలి సంపాదించుకుంటు న్నారు బీడీ కార్మికులను నాణ్యమైన వేతనాలు కోసం పిఎఫ్ అందరికీ అమలు చేయాలని తప్పులు సరిచేయాలని జుర్మాన తగ్గించాలని గ్రాట్యూటీ చట్టం చట్టం ప్రకారం ఇవ్వాలని తదితర డిమాండ్లు సాధనకై బీడీ కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం మార్చి 12న చిన్నచింత కుంటలో కార్మిక గర్జన నిర్వహించి యజమానానికి డిమాండ్ నోటీసు ఇవ్వడానికి బీడీ కార్మికుల అధిక సంఖ్యలో తరలి రావాల్సిందిగా పిలుపునిస్తున్నాం అని టియుసిఐ రాష్ట్ర నాయకులు సి.రాజు తెలిపారు.

# భయం వీడితేనే పోటీ పరీక్షలలో విజయం




నేటి సమాజంలో ఉద్యోగం సాధించాలంటే చాలా మందికి ముందుగా గుర్తుకు వచ్చేది పోటీ పరీక్షలు. కానీ "పోటీ పరీక్ష" అనే మాట వినగానే చాలా మంది యువతలో భయం మొదలవుతుంది. "నేను రాయగలనా?", "విజయం సాధించగలనా?" అనే అనేక సందేహాలు మనస్సును వెంటాడుతుంటాయి. నిజానికి పోటీ పరీక్షలు భయపడాల్సినవి కావు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎవరికైనా విజయం సాధించడం సాధ్యమే. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ముందు మనస్సును బలంగా తయారు చేసుకోవాలి. భయం, ఆందోళన, నిరుత్సాహం ఇవి విజయానికి పెద్ద అడ్డంకులు. "నేను సాధిస్తాను" అనే ఆత్మవిశ్వాసం ముందుగా ఉండాలి. ఇతరులతో పోల్చుకోవడం కంటే మన సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలి. రోజూ కొంత సమయం ధ్యానం, వ్యాయామం లేదా నడక చేయడం ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. మానసిక స్థైర్యం ఉంటే చదువు మీద ఏకాగ్రత పెరుగుతుంది. పోటీ పరీక్షలో విజయం సాధించాలంటే ముందుగా ఆ పరీక్ష గురించి పూర్తిగా తెలుసుకోవాలి. పరీక్షా విధానం, సిలబస్, మార్కుల విధానం, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలు వంటి అంశాలను పరిశీలించడం చాలా ముఖ్యం. గత ప్రశ్నాపత్రాలను విశ్లేషిస్తే ఏ అంశాలపై ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయి, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారు అనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఇది చదివే ప్రణాళికను సులభంగా రూపొందించడానికి సహాయపడుతుంది. సరైన ప్రణాళిక లేకుండా చదవడం వల్ల ఎక్కువ శ్రమ పడినా ఫలితం ఆశించినంతగా రాకపోవచ్చు. అందుకే రోజువారీ, వారాంత ప్రణాళికను రూపొందించుకోవాలి. సిలబస్‌ను చిన్న చిన్న భాగాలుగా విభజించి చదవడం మంచిది. చదివిన విషయాలను తరచుగా పునరావృతం చేయాలి. మాక్ టెస్టులు, ప్రాక్టీస్ పేపర్లు రాయడం ద్వారా పరీక్షా అనుభవం వస్తుంది. అలాగే సమయపాలన అలవాటు అవుతుంది. సాధన ఎక్కువైతే ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. పోటీ పరీక్షల్లో విజయం కేవలం చదువుతోనే కాదు, కొన్ని మెళుకువలతో కూడా సాధ్యమవుతుంది. మొదటగా సమయాన్ని సరిగ్గా వినియోగించడం నేర్చుకోవాలి. పరీక్షలో ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలి అనే విషయాన్ని ముందుగానే సాధన ద్వారా తెలుసుకోవాలి. సులభమైన ప్రశ్నలను ముందుగా ప్రయత్నించడం, సందేహం ఉన్న ప్రశ్నలను తరువాత చూడడం మంచిది. అలాగే ప్రశ్నను పూర్తిగా చదివి సమాధానం ఇవ్వడం చాలా ముఖ్యం. చిన్న చిన్న తప్పులు కూడా మార్కులు కోల్పోయేలా చేస్తాయి. పోటీ పరీక్షలు జీవితానికి ముగింపు కాదు, అవకాశాలకి ఒక ద్వారం మాత్రమే. భయంతో వెనక్కి తగ్గితే అవకాశాలు కోల్పోతారు. కానీ పట్టుదలతో, క్రమశిక్షణతో, సరైన సాధనతో ముందుకు సాగితే విజయం మీదే అవుతుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,**
**9393613555,**
**9493613555**

